**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.24-06-2018.**

# ప్రజల సహకారంతో గవర్నరుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో సీసీ కెమేరాలు ఏర్పాటు

***ఈ-నేత్రా సీసీ కెమేరాల పర్యవేక్షణ వ్యవస్థ ప్రారంభించిన పోలీస్ కమీషనర్***

విజయవాడ పోలీస్‌శాఖ ఈ-నేత్రా కార్యక్రమంలో బాగంగా నగరం మొత్త సీసీ కెమేరాల నిఘానీడలోకి తీసుకొచ్చి నిరంతరం నిఘాతో నగరంలో ఏచిన్న సంఘటన జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ఎటువంటి ఇబంది లేకుండా చేయడమే దీని ప్రదాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో భాగంగానే విజయవాడ నగర పోలీస్‌శాఖ ప్రజల బాగస్వామ్యంతో సీసీ కెమేరాలను అన్ని ప్రాంతాలలో పెట్టడానికి తగుచర్యలు తీసుకుని తద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని అన్ని ప్రాంతాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు చేయడం ద్వారా విజయవాడను సీసీ కెమేరాల నిఘా నీడలోకి తీసుకురావడం జరుగుతుంది. తద్వారా వివిధ దొంగతనం కేసుల్లో నేరస్థులను పట్టుకోవడంలో, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని, చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను కట్టడి చేయడంలో సీసీ కెమేరాలు ప్రముఖ పాత్ర పోషించాయి. సీసీ కెమేరాల ఏర్పాటు వలన ప్రజలకు ముఖ్యంగా మహిళలు, పిల్లలకు మరియు వృద్దులలో మరింత భద్రతా, రక్షణ మరియు మానశిక సైర్యాన్ని నింపుతుంది.

ఈ-నేత్రా కార్యక్రమానికి ప్రజల వద్దనుండి మంచిస్పందన వచ్చినది. ప్రజలే స్వచ్చందంగా ముందుకు వచ్చి భహిరంగ ప్రదేశాలలో అధిక సామర్థ్యం కలిగిన సీసీ కెమేరాలను నెలకొల్పడానికి సహకరించడమే కాకుండా భవిష్యత్తులో వాటి నిర్వహణ బాద్యత కూడా తీసుకోవడం ఒక సుభపరిణామం మరియు వారిని అభినందించదగిన విషయం.

ఈ నేపథ్యంలో గవర్నరుపేట పోలీస్‌స్టేషన్ పరిధి మొత్తం కవర్ అయ్యే విధంగా ఏర్పాటు చేసిన సీసీ కెమేరాల పర్యవేక్షణా వ్యవస్థను ది.24.6.18న విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సీసీ కెమేరాల ఏర్పాటుకు స్వచ్చందంగా ముందుకు వచ్చి సహకరించిన గవర్నరుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ వాణిజ్య అసోషియేషన్‌ల వారిని, ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన కెమేరాలను వివిధ పోలీస్‌స్టేషన్‌లకు అనుసందాన చేయడంలో సాంకేతికపరిజ్ఞానం అందించిన ఏ.సి.టి ఇంటర్ నెట్ వారకి పోలీస్ కమీషనర్ గారు వారిని శాలువాలతో సన్మానించి, రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ మరియు నగర పోలీస్ శాఖ తరపున వారికి అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ... విజయవాడ నగరంలో గత రెండు సంవత్సరాలుగా ఈ-నేత్ర కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సహకారంతో నగర పోలీస్ శాఖ ప్రజలను, వివిధ వర్గాల వారిని భాగస్వాములను చేస్తూ వారికి ప్రస్తుతం ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆవశ్యకత, సీసీ కెమేరాల ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగించడం జరిగిందని తద్వారా ముఖ్యమైన ప్రదేశాల్లో, వాణిజ్య సముదాయల్లో మరియు కాలనీల్లో సీసీ కెమేరాలను ఏర్పాటు చేసి, విజయవాడ నగర పోలీస్ శాఖ తీసుకురావడం ద్వారా విజయవాడలో నేరం చేస్తే దొరికిపోతామన్న భావన నేరగాళ్ళలో కలిగించడం జరిగిందన్నారు.

అలాగే ఈ మధ్య కాలంలో నగరంలో జరిగిన పలు సంచలనాత్మక కేసులలో నిందితులను, వివిధ దొంగతనం కేసుల్లో నేరస్థులను పట్టుకోవడంలో, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని, చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను కట్టడి చేయడంలో సీసీ కెమేరాలు ప్రముఖ పాత్ర పోషించాయని సిపి గారు పేర్కొన్నారు. ముఖ్యంగా గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని బీసెంట్‌రోడ్డులో బంగారం ఖార్ఖానాలో జరిగిన బంగారం దోపిడీ కేసును, కొద్ది రోజుల క్రితం కనకదుర్గమ్మ ఆలయం వద్ద తప్పిపోయిన చిన్నారి నవ్యశ్రీ కేసును ఛేదించడం జరిగిందన్నారు. ఏదైనా సంఘటన/నేరం జరిగినప్పుడు సాంకేతికంగా ఆధారాలను గుర్తించడం లేదా సేకరణ మరియు విశ్లేషణ ద్వారా తప్పు చేసిన వారిని పట్టుకునేందుకు సీసీ చాలా ఉపయోగకరమన్నారు.

*(మిగతా 2వ పేజీలో ..)*

ముఖ్యంగా సీసీ కెమేరాలు ఉంటే ఆ ప్రాంతంలో నేరం చేయడానికి నేరస్థులు సాహసించరని, అలాగే సీసీ కేమేరాలు పర్యవేక్షణ ఉంటే మానసిక స్థైర్యం వస్తుందని సీసీ కెమేరాల ఆవశ్యకత గురించి ఆయన వివరించారు.

ప్రజలు, వివిధ వర్గాల వారు ముందుకు వచ్చి ముందస్థు భద్రతా చర్యల్లో భాగంగా సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకుని సహకరించడం ఆహ్వానించదగిన సుభపరిణామని ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ-నేత్ర కార్యక్రమంలో భాగంగా గత రెండు నర్ర సంవత్సరాలలో నగరంలో సుమారు 7700 సీసీ కెమేరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గవర్నరుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో బీసెంట్ రోడ్డు, రాజగోపాలాచారి వీధి, హనుమాన్‌పేటలలో మొత్తం-178 చిన్నపాటి వస్తువును కూడా స్పష్టంగా చూడగలిగే అధిక సామర్థ్యం కలిగిన సీసీ కెమేరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం నగరంలో ఏర్పాటు చేసిన సీసీ కేమేరాల దృశ్యాలను కమాండ్ కంట్రోల్‌లో, వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమేరాల దృశ్యాలు ఆయా కాలనీల్లో పర్యవేక్షణా వ్యవస్థను ఏర్పాటు చేయగా మొట్టమొదటి సారిగా గవర్నరుపేట పోలీస్‌స్టేషన్‌లో సీసీ కెమేరాల పర్యవేక్షణా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వంలో సీసీ కెమురాల పర్యవేక్షణా వ్యవస్థ ఏర్పాట్లలో భాగంగా 20 వేల కెమేరాలను ఏర్పాటు చేయునుందని అందులో భాగంగా విజయవాడ నగరానికి 2 వేల సీసీ కెమేరాలు కూడా నగరంలో ఏర్పాటు చేయడం ద్వారా నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రజల సహకారంతో భవిష్యత్తులో పోలీస్ శాఖ ద్వారా మరిన్ని మెరుగైన సేవలు అందిస్తామని తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ ప్రకారం ముఖ్యమైన వ్యాపార కూడళ్ళు, సంస్థలు మరియు అధిక జనసమర్థం ఉండే ప్రదేశాలను వాణిద్య మరియు వ్యాపార సంస్థలవారు సీసీ కెమేరాల వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. ఈ చట్టంపై విజయవాడ నగర పోలీస్ శాఖ పలు అవగాహనా సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజలు తమకు తామే ముందుకు వచ్చి సీసీ కెమేరాల వ్యవస్థను ఏర్పాటు చేయడానికి కృషిచేయడం జరిగింది. సీసీ కెమేరాల ఏర్పాటు వలన పోలీస్ శాఖ పలు కేసులను త్వరితంగా చేధించారు.

అంతే కాకుండా ప్రజలు భహిరంగ కూడళ్ళలోనే కాకుండా తమ సొంత ఇంటిలో, అపార్టమెంట్‌లలో సీసీ కెమేరాల వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం ఒక సుభపరిణామం. ఇటువంటి ప్రజా స్పందన పోలీసు శాఖలో మరింత స్ఫూర్తిని నింపి ప్రజలకు మరిన్ని సేవలు అందించడానికి స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. పోలీసు మరియు ప్రజలు కలసి పనిచేస్తే మరిన్ని విజయాలు సాదించడమే కాకుండా సమాజంలో ఎప్పుడు శాంతి సామరస్యలతో ఆనందంగా గడపడానికి బాటలు పడతాయి.

పోలీస్ శాఖ మరింత విజయవంతంగా మరియు సమర్ధవంతంగా పనిచేయడానికి అన్నివేళలా ప్రజా సహకారం మరియు సమాజా బాగస్వామ్యం ఎంతో అవసరం. ముఖ్యంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాసహకారం వలన పోలీస్ శాఖ మరింత సమర్ధవంతంగా పని చేస్తుంది.

సీసీ కెమేరాలను నిఘాకోసమే కాకుండా రాబోయే రోజులలో ఆధునిక సాంకేతికపరిజ్ఞానం ఉపయోగించుకుని సేకరించిన డేటా ద్వారా వీడియే అనెలెటిక్స్, ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ సిస్టం, రివర్స డ్రైవింగ్, నోపార్కింగ్, అనుమానితులను గుర్తించడం, అనుమానాస్పద వస్తువులను గుర్తించడం, ఇంకా నేరస్తులను గుర్తించి పోలీసు వారిని అప్రమత్తం చేయడం జరుగుతుంది. ఇది ప్రభుత్వ ఇచ్చే సీసీ కెమేరాలకే కాకుండా ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన కెమేరాలకు కూడా ఈ సాంకేతికపరిజ్ఞానం విస్తరించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో క్లాత్ మార్కెట్ అసోషియేషన్ శ్రీ అద్దేపల్లి శ్రీకాంత్, ప్రైవేట్ ట్రావెల్స్ అసోషియేసన్ శ్రీ గుప్తా బాస్కర్, లారీ ట్రాన్స్‌పోర్ట్ అసోషియేషన్ శ్రీ కిషోర్, ఫుట్‌వేర్ అసోషియేషన్ శ్రీ ఓమినీ కుమార్, జ్యూయలరీ అసోషియేషన్ శ్రీ కె.జె.ఎన్ ప్రసాద్,లు మరియు విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, లా & ఆర్డర్-2 ఇన్‌ఛార్జ్ క్రైం డిసిపి శ్రీ నవాబ్‌జాన్, క్రైం డిసిపి శ్రీమతి షిరీన్ బేగం, సిఎస్‌డబ్ల్యూ డిసిపి శ్రీ అమర్‌నాధ్ మరియు నగరంలో విధులు నిర్వహిస్తున్న ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

--- xx ---